



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

ఎన్టీఆర్ కృష్ణా

గురువారం 1 జనవరి 2026 పేజీలు 8


### మచిలీపట్నం నియోజకవర్గ

# అభివృద్ధికి శాయశక్తులా కృషి

**బొర్రపోతుపాలెం గ్రామంలో రూ.1.8 కోట్ల రహదారి నిర్మాణ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి కొల్లు రవీంద్ర**



మచిలీపట్నం మేజర్ న్యూస్ : మచిలీపట్నం నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తున్నామని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. హుస్సేన్ పాలెం నుంచి బొర్రపోతుపాలెం గ్రామం మీదుగా గొల్లగూడెం గ్రామం వరకు రూ.1.8 కోట్ల నాబార్డ్ నిధులతో నిర్మించనున్న రహదారి అభివృద్ధి పనులకు బుధవారం మంత్రి, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ(డీసీఎంఎస్) చైర్మన్ బండి రామకృష్ణ, తదితరులతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ నిధులు సమకూర్చి సహకారాన్ని అందిస్తున్నారని, వారి సహకారంతో గ్రామంలో రహదారి అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశామన్నారు. మిగతా 2లో

### మైలవరం నియోజకవర్గంలో పేదల సంక్షేమం కోసం

# రూ.429.60 కోట్లు, అభివృద్ధికి రూ.151.29 కోట్లు

**-ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు**



మైలవరం మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మైలవరం నియోజకవర్గంలో పేదల సంక్షేమం కోసం రూ.429.60 కోట్లు, అభివృద్ధికి రూ.151.29 కోట్లు మంజూరు చేసినట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ వెల్లడించారు. మైలవరంలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ ప్రధాని మోడీ ఆశీస్సులతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , మంత్రి నారా లోకేష్ సహకారంతో డబుల్ ఇంజిన్ సర్కారు ప్రగతి పథంలో దూసుకెళ్తోందన్నారు. మైలవరం నియోజకవర్గంలో అన్ని శాఖల్లో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ 429కోట్ల 64లక్షల రూపాయలను లబ్దిదారులకు అందించినట్లు వెల్లడించారు. ఆరోగ్య శ్రీ వర్తించని వారికి సీఎం రిలీఫ్ ఫండ్ లేదా ఎల్.ఓ.సీ ల రూపేణా 12కోట్ల రూపాయలు అందించామన్నారు. వివిధ శాఖల్లో అభివృద్ధికి రూ.151.29 కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. చెరువుల పునరుద్దరణకు రూ.35కోట్లు కేటాయించడంతో అన్ని చెరువుల్లో 100శాతం నీరు ఉండడం ద్వారా అన్నదాతకు ఇబ్బందులు లేకుండా చేయగలిగామన్నారు. గ్రామాల్లో 31 కోట్ల రూపాయలతో సిమెంట్ రహదారులు నిర్మించినట్లు వెల్లడించారు. మరో 7.35 కోట్ల రూపాయలకు ప్రతిపాదనలు పంపగా అవి కూడా త్వరలో మంజూరు అవుతాయన్నారు. 29 హెల్త్ సెంటర్ల నిర్మాణానికి 9.35 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఇవి టెండర్లు కూడా పూర్తయ్యాయని త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ రాజు బిటీ రహదారుల నిర్మాణానికి రూ.11.34కోట్లు మంజూరు అయినట్లు పేర్కొన్నారు. మైలవరం నుంచి నూజివీడు ఆర్ అండ్ బి రహదారి అభివృద్ధికి 14.84 కోట్ల రూపాయలు మంజూలైనట్లు వెల్లడించారు. మిగతా 2లో

# అభివృద్ధి సంక్షేమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నాం : జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



మచిలీపట్నం మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను జిల్లాలో ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు అందరి సహకారంతో సమర్థవంతంగా అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్లో డిఆర్ ఓ కే చంద్రశేఖర రావుతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించి 2026 నూతన సంవత్సరం పురస్కరించుకొని ముందస్తుగా ప్రజాప్రతినిధులకు, ప్రభుత్వ ఉద్యోగులకు, జిల్లా ప్రజలకు, మీడియా మిత్రులకు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల వివరాలను విశదీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కొన్ని కీలకమైన అంశాల గురించి మీడియా ప్రతినిధులతో తన అభిప్రాయాలను పంచుకున్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కృష్ణాజిల్లా ప్రధానంగా వ్యవసాయ ఆధారిత ప్రాంతమన్నారు. జిల్లా ఆర్థికంగా బలోపేతం కావడానికి ప్రాథమిక రంగమైన వ్యవసాయము, ఉద్యానవనం, ఆక్వా కల్చర్, పాడి పరిశ్రమలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చామన్నారు. అన్ని రంగాల్లో జిల్లా డొమెస్టిక్ ఉత్పత్తి (డిడిపి) పెంపొందించుటకు చాలా కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఈసారి ఎక్కువగా పాడి పరిశ్రమ అభివృద్ధి ద్వారా అధిక ఆదాయం పొందే దిశగ ప్రత్యేక శ్రద్ధ వహించామన్నారు. ముఖ్యంగా సెక్స్ సార్టెడ్ సెమెన్ తో కృత్రిమ గర్భధారణచేసి ఆడ పశువులే జన్మించే విధంగా కృషి చేశామన్నారు. ఆ ప్రకారం జిల్లాలో దాదాపు 7500 దాకా ఆడ పశువులు జన్మించేలా చేసి పాల ఉత్పత్తి పెంపుదలకు చర్యలు తీసుకున్నామన్నారు. ఒక్కొక్క ఇంజక్షన్ 300 రూపాయలు కాగా రైతులకు ప్రభుత్వం 150 రూపాయల రాయితీ ఇస్తున్నదని జిల్లాలో ప్రత్యేక చొరవతో విజయ డైరీ సహకారంతో మరో 100 రూపాయలు రాయితీ అందించడంతో కేవలం 50 రూపాయలకే పాడి రైతులకు లభించే అవకాశం కల్పించామన్నారు. జిల్లాలో ఒకేసారి ఆక్వా కల్చర్ సాగు చాలా పెద్ద స్థాయిలో జరుగుతోందన్నారు. జిల్లాలో 60,925 ఎకరాల్లో ఆక్వా జోన్ జరుగుతోందన్నారు. రానున్న రోజుల్లో ఎక్కడ అంతరం లేకుండా ఆక్వా జోన్ ను మరింత విస్తరిస్తామన్నారు. ప్రభుత్వం చేపట్టిన 10 సూత్రాల్లో భాగంగా ఒకటైన డీప్టెక్ కార్యక్రమాన్ని నందివాడలో డిజిటల్ ట్రేసబులిటీ ప్రయోగాత్మకంగా చేపట్టామన్నారు. రికార్డులు సిద్ధం చేయడము ఉన్నత ప్రమాణాలతో ఉత్పత్తులు ఉండడంతో బ్యాంకు రుణాలు త్వరగా ఇచ్చేందుకు అవకాశం, బీమా సౌకర్యము కలిగిందన్నారు. ఆక్వా కల్చర్ సాగు విజయవంతంగా నడుస్తుందని ఇంకా ఎక్కువగా విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన ( పి ఎం ఎం.ఎస్ వై ) పథకం కింద 867 యూనిట్లను మంజూరు చేశామని వాటిని ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో ధాన్యం సేకరణ ఈసారి గతంలో ఎన్నడూ లేని విధంగా గత సంవత్సరంతో పోలిస్తే ఎంతో మిన్నగా ధాన్యం సేకరించడం జరిగిందన్నారు. గత సంవత్సరం 3,66,998 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించగా ఈ సంవత్సరం దాదాపు అంతకంటే 1.80 లక్షల మెట్రిక్ టన్నులు అదనంగా అంటే 5,42, 609 మెట్రిక్ టన్నులను సేకరించడం జరిగిందన్నారు. మొదటిసారి జిల్లాచరిత్రలో ఎన్నడు లేనివిధంగా ధాన్యాన్ని సేకరించి రైల్వే వేగన్ల ద్వారా రవాణా చేశామన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం సేకరణలో గిట్టుబాటు ధరలో అత్యధికంగా ఆదాయం లభించే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. మిగతా 2లో

# మచిలీపట్నం నియోజకవర్గ
# అభివృద్ధికి శాయశక్తులా కృషి

**మొదటిపేజీ తరువాయి...**
2026 డిసెంబర్ నాటికి మచిలీపట్నం పోర్టు నిర్మాణం పూర్తికానున్నదని, దీని ద్వారా పెద్ద ఎత్తున అనుబంధ పరిశ్రమలు ఏర్పాటుతో ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. మచిలీపట్నం పోర్టు కనెక్టివిటీ రహదారులు చేపడుతున్నామని, వాటిని ఇంతేరు గ్రామం వరకు విస్తరించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, దీనివల్ల మంగినపూడి బీచ్ తోపాటు తీర ప్రాంతం అభివృద్ధి చెందుతుందని అన్నారు. సాస్కీ కింద నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దాదాపు రూ.20 కోట్లు మంజూరు చేశారని అందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు అన్ని విధాల కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్త్రీ శక్తి పథకంతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించి లబ్ది చేకూర్చామన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి కొల్లు రవీంద్ర ఎంతో శ్రమిస్తూ నిధులను తెస్తున్నారని అభినందించారు. కూటమి ప్రభుత్వం సంక్షేమ అభివృద్ధికి సమ ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మచిలీపట్నం మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ (నాని), మాజీ ఎంపీపీ మండల పార్టీ అధ్యక్షుడు కాగిత వెంకటేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆక్వాకల్చర్ అథారిటీ డైరెక్టర్ లంకే నారాయణ ప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ, కూటమి నాయకులు వన్నెం సునీల్, కుంభం రామస్వామి, యలకుర్తి విష్ణు, సాయిరాం, మాదివాడ రాము, గడ్డం రాజు, మధుసూదన్ రావు, సోమశేఖర్, విద్యాసాగర్, తదితరులు పాల్గొన్నారు.

## మైలవరం నియోజకవర్గంలో పేదల సంక్షేమం కోసం
### రూ.429.60 కోట్లు, అభివృద్ధికి రూ.151.29 కోట్లు

**మొదటిపేజీ తరువాయి...** ఇందులో మొదటి దశలో 6 కోట్లతో చేపట్టిన పనులు పూర్తికావచ్చాయన్నారు. విజయవాడ నుంచి కందులపాడు వరకు ఉన్న రహదారి అభివృద్ధికి మరమ్మత్తులకు రూ.2 కోట్లు, కందులపాడు నుంచి గణపవరం వరకు రోడ్డు అభివృద్ధికి రూ.6.90 కోట్లు మంజూరు అయినట్లు స్పష్టం చేశారు. జి.కొండూరు నుంచి గంగినేని వరకు కేజీవై రహదారి అభివృద్ధి పనులు కూడా జరుగుతున్నాయి అన్నారు. వాటర్ పైప్లైన్ కారణంగా ఇక్కడ పనులు కొంత జాప్యం జరిగాయన్నారు. దీనికి కొత్త పైపులైనుకు నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేస్తున్నారన్నారు. గడ్డమణుగు నుంచి మునగపాడు బైపాస్ రోడ్డు, మైలవరం-వెల్లటూరు రోడ్డు అభివృద్ధికి కూడా చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. కొండపల్లి మున్సిపాలిటీలో రూ.55 కోట్లతో ఇంటింటికి నీటికుళాయి పనులు ప్రారంభిస్తామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సరైన నిర్ణయాలు తీసుకునే క్రమంలో కలిసి వస్తే ప్రతిపక్షాలను స్వాగతిస్తానన్నారు. నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషించాలని ప్రతిపక్ష పార్టీలకు సూచించారు. దిగజారి విమర్శిస్తే దానికి తగినట్లుగా తమ స్పందన ఉంటుందన్నారు. కూటమి డబుల్ ఇంజన్ సర్కారు కేంద్ర ప్రభుత్వ సహకారంతో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా సాగుతుందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో ప్రతికూల పరిస్థితుల్లో సైతం ఆపన్నులకు అండగా ఉందన్నారు. గత ప్రభుత్వ హయాంలో గుంతలతో అస్తవ్యస్తంగా మారిన రోడ్లు కూటమి ప్రభుత్వ చొరవతో ఇప్పుడు ప్రయాణానికి అనువుగా మారుతు న్నాయన్నారు. పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా అన్ని వర్గాల వారికి ఈ ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందన్నారు.

## నూతన సంవత్సరానికి ముందు రోజు ఎన్టీఆర్ భరోసా ఫంక్షన్ పంపిణీ ఈమని మురళి



కొండూరు మేజర్ న్యూస్ : జి.కొండూరు మండలం ఆత్కూరు గ్రామంలో ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు మరియు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకుఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, నూతన సంవత్సరం (2026) సందర్భంగా, ఎన్టీఆర్ భరోసా పథకం కింద జనవరి2026 పెన్షన్లను ఒకేరోజు ముందుగానే, అంటే డిసెంబర్ 31,2025( బుధవారం) తేదీన పంపిణీ చేయాలని నిర్ణయించింది. సుమారు 63 లక్షలమందికి రూ. 2743.99 కోట్లు పంపిణీ చేస్తారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా, జి కొండూరుమండలం, ఆత్కూరు గ్రామంలో,ఈరోజు ఉదయం, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్టీఆర్ భరోసా పెన్షన్, మరియు స్పౌజ్ క్యాటగిరి పెన్షన్ అర్హుల ఇంటి వద్దకు వెళ్లి డబ్బులు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొని ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు.

## అభివృద్ధి సంక్షేద్‌మాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నాం : జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

**మొదటిపేజీ తరువాయి...** రైతులకు ఎక్కువ ఆదాయం వచ్చే పంటలు ప్రోత్సహించాలని ఉద్దేశంతో పాటు తుఫాను తట్టుకునే విధంగా పిఎండిఎస్వై కింద ప్రకృతి వ్యవసాయాన్ని చేపట్టామన్నారు. గత సంవత్సరం 29 వేల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం చేయగా ఈసారి మరింత పెంపొందించి 39,888 ఎకరాల్లో సాగు జరుగుతూ ఉందన్నారు. ద్వారా 4000 మంది రైతులు అదనంగా లబ్ధి పొందారన్నారు. రైతు అదనపు ఆదాయం పొందే విధంగా తొలిసారిగా కొత్తనమునాను ప్రవేశపెట్టామని అందులో ఎల్ ఆకారంలో మట్టి కట్టలు కట్టడం ద్వారా ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టామన్నారు. ఆ ప్రకారం 154 మంది రైతులను ఎల్ బండ్ పద్ధతిలో కూరగాయలు పండ్లు సాగు చేశారన్నారు . రానున్న రోజుల్లో మరింత ఎక్కువ మంది రైతులను ప్రోత్సహించేందుకు కృషి చేస్తామన్నారు. ఇందులో ఉపాధి హామీ పథకాన్ని సమ్మిళితం చేస్తున్నామన్నారు. విద్యార్థులకు చిన్నప్పటి నుంచే ప్రకృతి వ్యవసాయం పట్ల ఆసక్తి కలిగే విధంగా 106 పాఠశాలల్లో తోటల పెంపక కార్యక్రమం చేపట్టామన్నారు. తద్వారా విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ప్రకృతి వ్యవసాయం పట్ల మొగ్గు చూపే విధంగా కృషి చేస్తున్నామన్నారు. ఒక కుటుంబం ఒక వ్యాపారవేత్త అనే నినాదంతో జీవనోపాదులను పెద్ద స్థాయిలో కల్పించే దిశగా తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో 150 మందిని నిజంగా వ్యాపారం చేయాలని ఉత్సాహంగా ఉన్న వారిని గుర్తించి వారు వ్యాపార అభివృద్ధికి తోడ్పడేందుకు ప్రయత్నించగా 312 మంది ఔత్సాహిక వ్యాపారవేత్తలు ముందుకు వచ్చారని, అందులో ఇప్పటికే 179 మందికి ఆర్థిక సహాయం అందించి వారి పురోభివృద్ధికి తోడ్పడ్డామని అందులో ఇప్పటికే154 యూనిట్లు ప్రారంభించడం సంతోషదాయకమన్నారు. నాగాయలంకలో ఒక స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యురాలు ఇదివరకు టీ దుకాణంలో కూలికి పనిచేస్తూ నేడు ప్రభుత్వ సహకారంతో కొల్హాపురి బెల్లం టి పేరుతో సొంతంగా దుకాణం పెట్టుకుని అధికంగా ఆదాయం పొందుతుందన్నారు. అలాగే కంకిపాడు లో ఓ మహిళ కూడా రొయ్యలతో ఆకృతులను మలుచుతూ రైల్వే వారి నుండి 20 లక్షల కాంట్రాక్టు పొందారన్నారు.

## మినుము పంటపై అవగాహన సదస్సు





మొవ్వ మేజర్ న్యూస్: మండల పరిధిలోని భట్లపెనుమర్రు గ్రామంలో వ్యవసాయ శాఖ, ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల సంయుక్త ఆధ్వర్యంలో రైతులకు మినుము పంట సాగుకు సంబంధించి చీడపీడలు, యాజమాన్య పద్ధతుల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లో రైతులు మినుము మొక్కలు చనిపోతున్నాయని అధికారులు దృష్టి తీసుకొచ్చారు. రిడిమోల్ గోల్డ్ 400గ్రా ఎకరాకి నేల తడిచే విధంగా పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ సుధారాణి, మొవ్వ ఏ. డి.ఎ శ్యామల , మొవ్వ అగ్రికల్చర్ ఆఫీసర్ సురేష్ నాయక్, పలువురు రైతులు పాల్గొన్నారు.

## డిప్యూటీ డైరెక్టర్ గా డాక్టర్ దివాకర్ కు పదోన్నతి



మొవ్వ మేజర్ న్యూస్: మండల కేంద్రమైన మొవ్వ ప్రాంతీయ పశు వైద్యశాలలో సహాయ సంచాలకులుగా పనిచేస్తున్న డాక్టర్ ఎం ఎస్ ఎ దివాకర్ కు పశుసంవర్ధక శాఖలో ఉపసంచాలకులుగా పదోన్నతి ఇచ్చి గుంటూరు పశుసంవర్ధక పాలిక్లినిక్ కు బదిలీ చేశారు. ఈ మేరకు పశుసంవర్ధక శాఖ ముఖ్య కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో మొవ్వ ప్రాంతీయ వైద్యశాలలో పశువైద్యశాలలో సహాయ సంచాలకుల పోస్టు ఖాళీ అవడంతో చల్లపల్లి పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ వెంకటరెడ్డిని ఇన్చార్జిగా నియమించారు. ఈ సందర్భంగా పదోన్నతి పై బదిలీ అవుతున్న డాక్టర్ దివాకర్ ను ప్రాంతీయ పశు వైద్యశాల సిబ్బంది పలువురు పశుపోషకులు అభినందించారు.

## ఏపీ ఎన్జీవోస్ జిల్లా ఉపాధ్యక్షులుగా మీర్జా ఆలీ



మొవ్వ మేజర్ న్యూస్: ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ కృష్ణా జిల్లా శాఖ ఉపాధ్యక్షులుగా మీర్జా మషియత్ అలీ ఎన్నికయ్యారు. ఈ మేరకు మచిలీపట్నంలో జరిగిన ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ కృష్ణాజిల్లా శాఖ ఎన్నికల్లో ఆలీ ఎన్నికయ్యారు. సందర్భంగా పంచాయతీరాజ్ మినిస్ట్రీయల్ ఉద్యోగుల సంఘం అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చలసాని అశోక్ కుమార్, జె ఎల్ ప్రసాద్, కల్లేపల్లి శ్రీనివాసరావు, కే. సంపత్ కుమార్, సాంబశివరావు, పాపయ్య, శ్యామ్ కుమార్, రవికుమార్, శ్రీనివాసరావు, సుధీర్, రవిచంద్ర, రాంబాబు, రాజు, తదితరులు పాల్గొని శు భాకాంక్షలు తెలియజేసినారు.

## నూతన సంవత్సరం వేళ ముందస్తుగా పింఛన్లు పంపిణీ

- అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలుఎమ్మెల్యే వసంత
- నియోజకవర్గంలో 42,107 మందికి రూ.18.16కోట్లు పంపిణీ



మైలవరం మేజర్ న్యూస్ : కొత్త ఏడాది వేళ ముందస్తు పింఛన్లు పంపిణీ పేదల జీవితాల్లో ఆనందాన్ని నింపుతుందని, సంక్షేమ పాలనకు ఇది మరో నిదర్శనమని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. మైలవరం మండలంలోని కీర్తిరాయునిగూడెంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు బుధవారం లబ్దిదారులకు పంపిణీ చేశారు. పింఛన్ లబ్ధిదారులతో స్వయంగా మాట్లాడారు. వారి కష్టసుఖాలను తెలుసుకున్నారు. ముందస్తు పింఛన్ల పంపిణీతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ ముందుగా అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గ్రామస్తుల సమక్షంలో కేకును కట్ చేసి పంచుకున్నారు. పేదల పక్షాన కూటమి ప్రభుత్వం నిలబడి ఉందన్నారు. దేశంలోనే అత్యధిక పింఛన్ నగదు నెలకు వృద్ధులకు రూ.4వేలు పింఛన్ ఇస్తున్న రాష్ట్రమిది. ఒకటో తారీఖు నూతన ఆంగ్ల ఏడాది కారణంగా ఒక రోజుముందుగానేఅందిస్తున్నామన్నారు. కూటమి సర్కారు హయంలో ఇప్పటికే దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.50 వేల కోట్లకుపైగా పింఛన్లపై ఖర్చు చేసినట్లు వెల్లడించారు. డిసెంబర్ నెలకు గాను రాష్ట్రంలో 63.12 లక్షల మందికి పింఛను ఇచ్చేందుకు రూ.2743 కోట్లు విడుదల చేశారన్నారు. మన ఎన్టీఆర్ జిల్లాలో 303 కొత్త పెన్షన్లను కలుపుకొని 2,28,592 పెన్షన్లకు దాదాపు రూ.98.95 కోట్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మైలవరం నియోజకవర్గంలో 42,107 మందికి రూ.18.16కోట్లు పంపిణీ చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్న నేత గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ని అన్నారు. 'పేదలకు పట్టెడన్నం పెట్టగలిగిన నాడే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం' అన్న ఎన్టీఆర్ మాటలను సీఎం చంద్రబాబు ఆచరిస్తున్నారన్నారు. అన్నక్యాంటీన్ల పునరుద్ధరణ, స్త్రీ శక్తి కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం కింద ఆర్థిక చేయూత, దీపం కింద ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్నదాత సుఖీభవ కింద రైతులకు ఆర్థిక సాయం, తదితర పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయన్నారు. నవంబర్ మాసంలో రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందిన యువకుడు బట్టు గోపీ నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పుష్పములు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. అతని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం..

## బొర్రపోతుపాలెం గ్రామంలో పింఛన్లు పంపిణీ చేసిన మంత్రి కొల్లు రవీంద్ర





మచిలీపట్నం మేజర్ న్యూస్:పేదల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని, అభాగ్యులకు సకాలంలో పింఛన్లు అందించి ఆదుకుంటోందని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.బుధవారం ఉదయం మంత్రి మచిలీపట్నం మండలం బొర్రపోతుపాలెం గ్రామంలో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. మంత్రి, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావుతో కలిసి గ్రామానికి చెందిన కతిక వెంకాయమ్మకు వృద్ధాప్య పింఛన్ రూ.4 వేలు, బుద్దే స్వప్నకు వికలాంగు పింఛన్ రూ.6 వేలు అందించి వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి నెల క్రమం తప్పకుండా మొదటి తేదీన పింఛన్లు అందిస్తున్నామన్నారు. మొదటి తేదీన ఆదివారం లేదా పండుగ వస్తే గనక లబ్ధిదారులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఒకరోజు ముందుగానే అందిస్తున్నామని మంత్రి గుర్తు చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా ముందు రోజే పింఛన్లు అందించామని సంతోషంగా పండుగ జరుపుకోవాలని మంత్రి కాంక్షించారు.రాష్ట్రంలో దాదాపు 64 లక్షల మంది లబ్ధిదారులకు పింఛన్లు అందిస్తున్నామని, దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం సంవత్సర కాలంలో దాదాపు రూ.50 వేల కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా జిల్లాలో 2.34 లక్షల మంది పింఛనుదారులకు దాదాపు రూ.102 కోట్లు అందించామన్నారు. వృద్ధాప్య పింఛన్ రూ.4వేలు, వికలాంగులకు రూ.6 వేలు, మంచానికే పరిమితమైన వారికి రూ.15వేలు, డయాలసిస్ ఇతర దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు రూ.10వేలు పింఛన్లు అందించి అభాగ్యులను ఆదుకుంటున్నామన్నారు. గతంలో రూ.200 ఉన్న పింఛన్ ను రూ. 2వేలు, తర్వాత రూ.3వేల పింఛన్ను రూ.4 వేలకు పెంచి అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తూ వస్తున్నామని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సహకార మార్కెటింగ్ సొసైటీ(డీసీఎంఎస్) ఛైర్మన్ బండి రామకృష్ణ,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ, మచిలీపట్నం మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ (నాని), మాజీ ఎంపీపీ మండల పార్టీ అధ్యక్షుడు కాగిత వెంకటేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆక్వాకల్చర్ అథారిటీ డైరెక్టర్ లంకే నారాయణ ప్రసాద్, కూటమి నాయకులు వన్నెం సునీల్, కుంభం రామస్వామి, యలకుర్తి విష్ణు, సాయిరాం, మాదివాడ రాము, గడ్డం రాజు, మధుసూదన్ రావు, సోమశేఖర్, సిహెచ్ఓ అన్నామణి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమిష్టిగా కృషి చేద్దాం, బ్యాంకు పురోభివృద్ధికి తోడ్పడదాం





కృష్ణాజిల్లా మేజర్ న్యూస్ : కేడీసీసీ బ్యాంక్ ప్రాంతీయ కార్యాలయం లో నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న కే డి సి సి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం ముందుగా కేక్ కట్ చేసి ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కేడిసిసి బ్యాంక్ ప్రచురించిన నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంకా ఈ ఆర్థిక సంవత్సరం మూడు నెలలు ఉందని ఈ మూడు నెలల్లో బ్యాంకు రుణాలు వసూళ్లలో ప్రథమ స్థానంలో ఉండాలని అలాగే రైతులకు లోన్లు ఇచ్చే విషయం లో కూడా ముందుండాలని ఉద్యోగులను కోరారు. రానున్న కాలంలో మరింత ప్రగతిని సమిష్టిగా సాధిద్దాం అని తెలిపారు.. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు సీ.ఈ.వో ఎం. శ్యాం మనోహర్, డి.ఎం లు,డిజిఎంలు, మేనేజర్ లు, ఉద్యోగస్తులు పాల్గొన్నారు

# ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ

## మచిలీపట్నం పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ



మచిలీపట్నం మేజర్ న్యూస్ : మచిలీపట్నం రూరల్ మండలం కానూరు గ్రామంలో లబ్ధిదారులకు మచిలీపట్నం పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ స్వయంగా ఇంటింటికి వెళ్లి పింఛన్ అందజేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు అయన మాట్లాడుతూ పింఛన్ పంపిణీ చేసినప్పుడు లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం కనిపించిందని అన్నారు.ఈ 2025 సంవత్సరం ముగింపుతో నూతన సంవత్సరం 2026లోకి అడుగుపెడుతున్న తరుణంలో ప్రతి ఇంత ఒక పండగ వాతావరణం నెలకొనాలనే ఒక ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి ఒక్కరోజు ముందుగానే పింఛన్ పంపిణీ చేయడం జరిగిందని గోపు సత్యనారాయణ తెలిపారు. అలాగే 200 రూపాయలు ఉన్న పెన్షన్ వేయి రూపాయలు చేసిన ఘనత చంద్రబాబు గారికే దక్కిందని అన్నారు.అదేవిధంగా 1000/- రూపాయలు ఉన్న పెన్షన్ 2000/- చేసిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారని అన్నారు గత ప్రభుత్వంలో 2000 ఉన్న పెన్షన్ ని 3000 పెంచుతూ ఐదు సంవత్సరాలు గడిపిన వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట తప్పారని ,ఏట 250/-రు పెంచుతూ ప్రజలను నమ్మకద్రోహం చేశారని, టిడిపి అధికారం చేపట్టిన వెంటనే అధినేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు చెప్పిన మాట ప్రకారం 3000/- రు పెన్షన్ ని 4000 పెంచుతూ అదేవిధంగా మూడు నెలల ముందే ప్రతి నెల 1000 రూపాయలు చొప్పున మొత్తం కలిపి 7000 రూపాయలు అధికారం చేపట్టిన మొదటి నెలలోనే పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు . రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈరోజు డిసెంబర్ 31 వ తేదీ మచిలీపట్నం రూరల్ మండలం కానూరు గ్రామంలో పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు .ఈ కార్యక్రమంలో సెక్రెటరీ శ్రీహరి, బొమ్మిడి ఏడుకొండలు, పీత రాము, గోపు వెంకటరమణ, బోలిశెట్టి నాని, కమ్మకట్టి అశోక్, ఆముదలపల్లి వెంకటేశ్వర్లు,వంకా వాకలయ్య,కమ్మకట్టి వెంకటేశ్వర రావు,సచివాలయ సిబ్బంది ,టిడిపి నాయకులకు ,కార్యకర్తలకు , అభిమానులకు , ప్రజలలు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధ మహిళకు అండగా బండి రామకృష్ణ



మచిలీపట్నం మేజర్ న్యూస్ : మచిలీపట్నం పోతేపల్లి గ్రామంలో వృద్ధురాలి అండగా జనసేన ఇంచార్జి, డీసీఎంఎస్ చైర్మన్ శ్రీ బండి రామకృష్ణ అండగా నిలిచారు. ఇటీవలే మరణించిన వడ్లని పాండు కుటుంబాన్ని పరామర్శించి, పోషించే భర్త కాలం చెందడం ఓవైపు మతిస్థిమితం లేని కొడుకు మరోవైపు వృద్ధురాలైన సీతా కళ్యాణం వేకువ జామునే సామస్ రోడ్లపై కూరగాయలుఅమ్మి కుటుంబాన్ని పోషిస్తుందని తెలుసుకున్న బండి రామకృష్ణ చలించిపోయారు. వృద్ధురాలైన "సీతా కళ్యాణంను" కన్న కొడుకు వల్లే ఆప్యాయంగా హక్కున చేర్చుకుని నేనున్నాను అధైర్య పడవద్దని ఓదార్చారు.వృద్ధురాలైన సీతా కళ్యాణం మతిస్థిమితంలేని కొడుకు కుటుంబరావు కు 5000వేల రూ విలువైన సరుకులతో పాటు 2,500 రూ ఆర్థిక సహాయం అందజేశారు. ఇంటిని మరమ్మత్తులు చేయుటకు సహకారం అందిస్తానని అన్నారు. ఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ కంటేనే తల్లిదండ్రులు కాదని సమాజంలో వృద్ధాప్యంలో పేదరికంతో అవస్థలు పడుతున్న వృద్ధులందరూ మనకు తల్లిదండ్రులతో సమానమే అన్నారు.బాధిత కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని ప్రభుత్వపరంగా పింఛను మంజూరు చేపిస్తామని వారికి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బండిశివ, కాటం మధు, తోట రాజేష్, శ్రీపతి చంద్రం, కటికల సుబ్బారావు, వీర్నాల వీరబాబు,గడ్డంరాజు పోతేపల్లి గ్రామ పంచాయతీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గుడ్లవల్లేరు మండలంలో 92.25 శాతం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ





గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ డిసెంబర్ 31 : గుడ్లవల్లేరు మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంను ప్రభుత్వం ఆదేశాల మేరకు అత్యంత సమర్థవంతంగా నిర్వహించడం జరిగింది. మొత్తం 6968 మంది అర్హులైన లబ్ధిదారులకు గాను 6428 పెన్షన్లు పంపిణీ చేయడం జరిగి, 92.25 శాతం ప్రగతిని సాధించడం జరిగినదని ఎంపిడిఓ ఎండి ఇమ్రాన్, డిప్యూటీ ఎంపిడిఓ వి.ఎలీషారావులు తెలిపారు. మిగిలిన పెన్షన్లను 2 జనవరి 2026 సాయంత్రం వరకు పంపిణీ చేస్తారు. ఈ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో మరింత ప్రభావవంతంగా అమలు చేయాలనే ఉద్దేశంతో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎండి ఇమ్రాన్, ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి. ఎలీషారావు లు ఉదయం 6.30 గంటల నుంచే మండలంలోని వివిధ గ్రామాలలో విస్తృతంగా పర్యటించి, పెన్షన్ పంపిణీ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. ప్రత్యేకంగా వృద్ధులు, వికలాంగులు వంటి సున్నిత వర్గాల పట్ల మానవీయ దృక్పథంతో పలువురు లబ్ధిదారులకు వారి చేతుల మీదుగానే పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల నుంచి సంతృప్తి, కృతజ్ఞతలు వ్యక్తం అయ్యాయి. మండలంలోని అన్ని గ్రామాలలో విఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ సిబ్బంది పూర్తి అంకితభావంతో, సమన్వయంతో పనిచేసి పెన్షన్ పంపిణీని సజావుగా పూర్తి చేయడం ద్వారా ఈ కార్యక్రమానికి మరింత బలాన్ని చేకూర్చారు.

గుడ్లవల్లేరులో వృద్ధులకు పెన్షన్లు పంపిణీ చేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చివరి అర్హుడి వరకూ చేరాలనే లక్ష్యంతో నాయకులు అధికారులు, సిబ్బంది కలిసి పనిచేస్తున్నట్లు ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ ఛైర్మన్ పొట్లూరి రవికుమార్ పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఎస్. పరంధామయ్య, విఆర్వో శాయన ప్రకాష్ లు పాల్గొన్నారు.

## కలంకారీ కార్మికుల కోసం ఎన్నికల హామీని నెరవేర్చి తీరుతాం : పట్టణ టిడిపి నాయకులు



పెడన,మేజర్ న్యూస్ : ఎన్నికల హామీలలో భాగంగా కలంకారీ కార్మికుల కోసం పెడన పట్టణంలో కలంకారి క్లస్టర్ను ఎట్టి పరిస్థితుల్లో నిర్మించి తీరుతామని పట్టణ టిడిపి నాయకులు గంటపదంగా తెలిపారు. ఈ మేరకు తోటమూలలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా పట్టణ టిడిపి అధ్యక్షుడు శ్యామలరావు మాట్లాడుతూ వైసిపి హయాంలో డంపింగ్ యార్డ్ స్థలములో ఇళ్ల పట్టాలు ఇచ్చారని ఇప్పటివరకు వారికి ఇల్లు ఎందుకు నిర్మించి ఇవ్వలేదని ప్రశ్నించారు. పులప ప్రాంతాలలో మెరకతోలి ఇళ్ల స్థలాలు నిర్మాణానికి చేసినట్టే డంపింగ్ యార్డ్ లో ఎందుకు చేయలేదు అని వైసిపి నాయకులు సమాధానం చెప్పాలని అన్నారు. ప్రభుత్వ స్థలాలు దేనికి కేటాయిస్తే దానికి ఉపయోగించుకోవాలని దగ్గర నుంచి ఆదేశాలు వస్తే దానికి మున్సిపల్ పాలకవర్గానికి అనుకూలంగా వైసీపీ నాయకులు మార్చుకున్నారని పేర్కొన్నారు. పేదలకు నేర్పించే విషయంలో చిత్తశుద్ధితో ఉన్నామని టిడిపి నాయకులు పేర్కొన్నారు. ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించే విధంగా కౌన్సిల్ కలెక్టర్కు పంపిస్తున్నారని బ్రహ్మపురం లో ఉన్న బహిర్భూమి స్థలం కాలేజీకి సంబంధం లేదని చెప్పారు. మరొక స్థలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పక్కన ఉన్న స్థలాన్ని కలెక్టర్ గారు మరియు ఎమ్మెల్సీ మీ అధికారులు చూడగా అది టూరిజం డిపార్ట్మెంటు సంబంధించింది కాబట్టి వాళ్ళ అనుమతితో నిర్మించుకోవచ్చు అన్నారని పేర్కొన్నారు. ఇలా ఆ స్థలాలు కేటాయించిన దానికి ఉపయోగించాలని కలెక్టర్ చెబితే కౌన్సిల్కు అనుకూలంగా కలెక్టర్ చెప్పారని చెప్పటం హాస్యాస్పదంగా ఉందన్నారు. అనంతరం రాజా మాట్లాడుతూ 2010లో బొడ్డు పద్మజా కుమారి చైర్మన్గా ఉన్నప్పుడు అక్కడ డంపింగ్ యార్డ్ కోసం స్థలం సేకరించారని ఆ స్థలాన్ని దానికి కాకుండా ఇళ్ల స్థలాలుగా ఎలా ఇస్తారు అనే ప్రభుత్వానికి చెప్పడంతో కౌన్సిల్ కి అనుకూలంగా ప్రభుత్వమే ఇచ్చిందని కౌన్సిల్ సభ్యులు చట్టసభలో చెప్పటం ఏంటని ప్రశ్నించారు.నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే విషయంలో మేము ఎప్పుడూ అడ్డుపడము అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎర్ర రాజా, కమ్మగంటి వెంకటేశ్వరరావు, పరస జితేంద్ర, అజయ్, భీమయ్య, అనుముల పూర్ణ, భూసం అగస్త్యయా, తదితరులు ఉన్నారు.

## ఓటర్ల జాబితా తయారీలో ఎటువంటి పొరపాట్లు లేకుండా చూడండి : నియోజకవర్గ ఓటర్ల నమోదు అధికారి శ్రీదేవి

పామర్రు మేజర్ న్యూస్ : నూతన ఓటర్ల జాబితా తయారీలో ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా చూడాలని పామర్రు నియోజకవర్గ ఓటర్ల నమోదు అధికారి బి.శ్రీదేవి విజ్ఞప్తి చేశారు. పామర్రులోని తహసిల్దార్ కార్యాలయంలో బుధవారం నియోజకవర్గ పరిధిలోని సహాయ ఓటర్ల నమోదు అధికారులు, బిఎల్ఓ సూపర్ వైజర్లకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె పలు సూచనలు, సలహాలను అందజేశారు. మరణించిన వారి ఓట్ల తొలగింపు విషయంలో అత్యంత జాగ్రత్తతో వ్యవహరించాలని, కుటుంబ సభ్యుల నుండి లిఖితపూర్వకమైన అనుమతి తీసుకున్న అనంతరం మాత్రమే వాటిని తొలగించాలన్నారు. అలాగే ఓటర్లు నమోదు విషయంలో కూడా తగు జాగ్రత్తలు తీసుకొని నమోదు చేయాలని సూచించారు. గ్రామాలలో ప్రజల నుండి ఎటువంటి ఆరోపణలు రాకుండా చూసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. అలాగే బిఎల్ఓ లకు అందజేసిన ఓటర్ల జాబితాలను ఎవరికి ఇవ్వరాదని, అలా ఇచ్చినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ



సమావేశంలో నియోజకవర్గ సహాయ ఓటర్ల నమోదు అధికారులుగా ఉన్న తహసిల్దార్ లు జి.రవికాంత్(పామర్రు), కె మస్తాన్(మొవ్వ), సిహెచ్.నవీన్ కుమార్ (పమిడిముక్కల), కుసుమకుమారి (తోట్లవల్లూరు), శ్రీను నాయక్(పెదపారుపూడి) లతో పాటు బిఎల్ఓ సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

## పేదల మోహంలో ఒక్కరోజు ముందే నూతన సంవత్సర వెలుగులు నింపిన కూటమి ప్రభుత్వం - వేములకొండ



కొండూరు మేజర్ న్యూస్ : జి.కొండూరు మండలం పినపాక గ్రామంలో రాష్ట్ర తెలు గుదేశం పార్టీ అదేశాను సారం మైల వరం నియోజకవర్గ శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సూచనలతో పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో జి.కొండూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు, లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేశారు, వృద్ధులకు 4 వేలు, వికలాంగులకు 6 వేల రుపాయల పెన్షన్ ఇస్తున్న ఎకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్, ప్రభుత్వం నారా చంద్రబాబు నాయుడు గారి సారధ్యంలోని కూటమి ప్రభుత్వమని తెలిపారు, ప్రతి నెల ఒకటో తేదీన ఇచ్చే పెన్షన్ నీ నూతన సంవత్సరం సందర్భంగా పేదల మోహంలో వెలుగులు నింపాలని ముందుగానే ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో పినపాక గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గాలి శ్రీనివాసరావు, కలేకూరి రవి కుమార్, గంగాదేవి చెరువు నీటి సంఘం అధ్యక్షులు వాకదాని నాగేశ్వరరావు, బూత్ కన్వీనర్ బొట్టు వినోద్ కుమార్, వార్డు సభ్యులు సుద్దపల్లి రమేష్ బాబు, నక్కనబోయిన గంగవేణి, సీనియర్ నాయకులు నక్కనబోయిన సాంబయ్య, గుండమాల రవిబాబు, పజ్జూరు అనిల్ కుమార్, ఆర్ల నాగరాజు, గాలి పెద్ద శ్రీనివాసరావు, ఎన్టీఆర్ జిల్లా ఐటిడిపి కార్యనిర్వహక కార్యదర్శి నక్కనబోయిన దుర్గా జగదీష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు నవ ఆశయం గ్రూప్ ఆర్థిక సహాయం



గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ డిసెంబర్ 31: మండల కేంద్రమైన గుడ్లవల్లేరు గ్రామంలోని జగనన్న కాలనీకి చెందిన అనగాని. గౌతమి(21) అనే యువతి మంగళవారం ప్రమాదవశాత్తు మురికి కాలువలో పడి మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న నవ ఆశయం సత్య గ్రూప్ వ్యవస్థాపకులు దాసి సత్యనారాయణ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 10,000 మరియు చిలంకుర్తి. రవి రూ. 5,000 ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, అన్ని విధాలుగా తమ సహయ సహకారం అందిస్తానని తెలిపారు. అదేవిధంగా గుడ్లవల్లేరు గ్రామంలోని నీలకంటేశ్వరపురానికి చెందిన భట్టే. ఆంథోనీ బుధవారం అనారోగ్యంతో మృతి చెందగా ఆ కుటుంబాన్ని కూడా దాసి సత్యనారాయణ పరామర్శించి రూ. 10వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నవ ఆశయం గ్రూప్ సభ్యులు, చెబత్తిన. నందిశ్వరరావు, పాస్టర్ ఎలీషా తదితరులు పాల్గొన్నారు.

## శృతిమించి ప్రవర్తిస్తే చర్యలు తప్పవు : ఎస్.ఐ శిరీష



మొవ్వ మేజర్ న్యూస్:కృష్ణా జిల్లా ఎస్పీ, గుడివాడ డీఎస్పీ ఆదేశాల మేరకు నూతన సంవత్సర వేడుకలు సందర్భంగా కూచిపూడి పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలు సైలెన్సర్లు తీసేసి వాహనాలు నడపడం, అతివేగంగా వాహనాలు నడపడం, వంటి వాటికి పాల్పడితే వాహనాలు సీజ్ చేయడం జరుగుతుందని, మైనర్లకు వాహనాలు ఇచ్చినట్లయితే వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేయబడతాయని, రోడ్లపై కేక్ కట్టింగ్స్, అల్లరి కార్యక్రమాలు చేయడం నిషేధం, అలాంటి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఎస్.ఐ శిరీష హెచ్చరించారు.నూతన సంవత్సరాన్ని కుటుంబ సభ్యులతో కలిసి శాంతియుతంగా సురక్షితంగా, సంతోషంగా, జరుపుకుందామని పిలుపునిస్తూ మండల ప్రజలందరికీ ఎస్.ఐ శిరీష నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ఒకరోజు ముందే పండుగ వాతావరణం లో కూటమి ప్రభుత్వం పెన్షన్ల పంపిణీ



కోడూరు మేజర్ న్యూస్ : కోడూరు మండలం వ్యాప్తంగా జనసైనికులు ఆధ్వర్యంలో పెన్షన్లు పంపిణీ చేయడంజరిగింది. సాధారణంగా ప్రతి నెల పెన్షన్లు 1వ తేదీన పంపిణీ చేస్తారు. అయితే రేపు జనవరి 1న ( నూతన సంవత్సరం) సెలవు దినం కావడంతో గౌరవ ముఖ్యమంత్రివర్యులు, శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రభుత్వం ఒకరోజు ముందుగానే ( ఈరోజు) పెన్షన్లు పంపిణీ చేపట్టింది. ఈరోజు ఉదయం 7 గం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా పెన్షన్లు పంపిణీ ప్రారంభించడం అయినది. రాష్ట్రంలోని 63.12 లక్షల మంది లబ్ధిదారుల కోసం, ప్రభుత్వం.2.743, కోట్లను విడుదల చేసింది. ఈ కార్యక్రమంలో కోడూరు మండల జనసైనికులు, కోట రాంబాబు, పూతబోయిన రత్నకుమార్, కాగిత రామారావు, బచ్చు పూర్ణ, పరిసే వెంకటేశ్వరావు, పెద్ది బాబురావు, కడవకొల్లు శ్రీను, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పాఠశాలలు డి.వై.ఇ.ఓ తనిఖీ



మొవ్వ మేజర్ న్యూస్: మండలంలోని పలు పాఠశాలలు ఉయ్యూరు డి.వై.ఇ.ఓ. పద్మరాణి బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా మండల పరిధిలోని కాజా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులను వందరోజులు యాక్షన్ ప్లాన్ పై ఆరా తీశారు. ఈ విద్యా సంవత్సరం మార్చి 16వతేది నుంచి జరిగే పదవ తరగతి పరీక్షలకు కొనసాగిస్తున్న వంద రోజులు యాక్షన్ ప్లాన్ అమలు పై ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు అభ్యాసనపై పలు సూచనలు చేశారు. మండల కేంద్రమైన మొవ్వ పీఎం శ్రీశ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో148 మంది విద్యార్థులకు మూడు సెక్షన్లు, కోసూరు శ్రీతుమ్మల విజయ విలాస రాజ్యలక్ష్మి ఉన్నత పాఠశాలలో 27 మంది విద్యార్థులతో, కాజ శ్రీ పేకేటినరసారెడ్డిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు సెక్షన్లలోగల56 మందికి పలు సూచనలు ఇచ్చారు. పదవ తరగతిలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణులై మండలాన్ని డివిజన్లో అగ్రగామిగా నిలపాలని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. అనంతరం రికార్డులను పరిశీలించి సమీపంలోని ఎంపీ ఎలిమెంటరీ(రెగ్యులర్) పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ను పరిశీలించారు. ప్రాథమిక స్థాయిలో నిర్వహించే ఎఫ్. ఎల్. ఎన్ 75 రోజుల ప్రోగ్రాంను అమలుపై వివరాలు సేకరించారు. అదేవిధంగా సమీపంలోని ప్రభుత్వం గుర్తింపుపొందినగుడ్ షెఫర్డ్ పాఠశాలలో గల సదుపాయాలను, పాఠశాల ఆవరణను పరిశీలించి యాజమాన్యానికి విద్యాబోధనపై పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ- 1 ఏ భాను ప్రకాష్, ఎంఇఓ 2 కే శ్రీలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు ఎన్.ఉమాశ్రీ (మొవ్వ) వి.వెంకట సతీష్(కోసూరు ఇన్చార్జి), టి. వెంకటరమణి(కాజ),ఎస్. శ్రీనివాస నెహ్రూ (కాజ రెగ్యులర్) పాల్గొన్నారు.

## చిన్నకోటయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే



పామర్రు మేజర్ న్యూస్ : పామర్రు టౌన్ చాట్ల వానిపురంలో బుధవారం జరిగిన పెదపూడి చిన్నకోటయ్య పెదకర్మ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. చిన్న కోటయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని కుమార్ రాజా అందజేశారు. ఈ కార్యక్రమంలో కుమార్ రాజా తో పాటు పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లబ్ధిదారులలో ఒక రోజు ముందే నూతన సంవత్సర ఆనందం: ఎమ్మెల్యే కుమార్ రాజా



పామర్రు మేజర్ న్యూస్ : నూతన సంవత్సరంలో పింఛనుదారులు ఆనందంతో ఉండాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం ఒకరోజు ముందుగానే సామాజిక పింఛన్లను పంపిణీ చేస్తున్నట్లు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. పామర్రు టౌన్ లోని బాపూజీపేటలో బుధవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకరోజు ముందుగా పెంచిన పంపిణీ చేయడంతో లబ్ధిదారులలో నూతన సంవత్సర ఆనందం ముందుగానే వచ్చిందని పేర్కొన్నారు. తమకూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక గత 18నెలల కాలంలో అర్హులందరికీ పింఛన్లను అందజేస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రణాళికాబద్ధంగా నూతన పింఛన్లను నిరంతర ప్రక్రియగా మార్చి మంజూరు చేయడంతో పాటు వితంతు పింఛన్ల మంజూరు ప్రక్రియను సులభతరం చేశారని పేర్కొన్నారు. ఈ పింఛర్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజాతో పాటు రాష్ట్ర గౌడ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరంకి వెంకట గురుమూర్తి, కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ పేరేపి ఈశ్వర్, వడ్డెర సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్లె ఈశ్వర్, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ జె.మహాలక్ష్మి, పామర్రు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జన్ను శోభన్ బాబు, జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మండపాక శంకర్ బాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు పరసా సుబ్రహ్మణ్యం, మంతెన రామాంజనేయులు, కేదరాశిపల్లి శ్రీనివాసరావు, చాట్ల రమేష్, వీరంకి వెంకటేశ్వరరావులతో పాటు పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంతర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ రీజినల్ మీట్ ఓవరాల్ ఛాంపియన్ గుడ్లవల్లేరు పాలిటెక్నిక్

గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ డిసెంబర్ 31 : అంతర పాలిటెక్నిక్ కళాశాలల ప్రాంతీయ ఆటల పోటీలు (2025-26) ను విజయవాడ గవర్నమెంట్ పాలిటెక్నిక్ లో ఈ నెల 29, 30 తేదీలలో ఉమ్మడి కృష్ణా, ఎన్.టి.ఆర్. జిల్లాలకు నిర్వహించారు. ఈ మీట్ లో గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ బాల బాలికల గేమ్స్ అండ్ స్పోర్ట్స్ ఓవరాల్ ఛాంపియన్ షిప్, గేమ్స్ ఓవరాల్ ఛాంపియన్ షిప్, స్పోర్ట్స్ ఓవరాల్ ఛాంపియన్ షిప్ సాధించడం విశేషం. అంతేకాకుండా బాల బాలికల స్పోర్ట్స్ వ్యక్తిగత ఛాంపియన్ షిప్ ను కూడా గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ విద్యార్థులైన డి.వర్ష వెంకట దుర్గ, బి.శరణ తేజ్ లకు రావడం హర్షించతగ్గ విషయమని ప్రిన్సిపాల్ శ్రీ ఎన్.రాజశేఖర్ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, ఈ మీట్ లో బాలురను మించి అత్యుత్తమ ప్రదర్శనను చాటిన బాలికలను వారిని ప్రోత్సహించిన తల్లితండ్రులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల ఘన విజయానికి క్రీడా ఉపాధ్యాయులు, కోచ్ లు అందించిన శిక్షణతో పాటు కాలేజీ యాజమాన్యం ఇచ్చిన ప్రోత్సాహం ప్రధాన కారణమని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా విజేతలైన విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులో రాష్ట్ర స్థాయిలో కూడా ఇదే విధమైన విజయాలు సాధించాలని, ఈ విజయంతో విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరిగిందని, క్రీడలతో పాటు విద్యలో కూడా మరింత ప్రతిభ కనబరుస్తారని ప్రిన్సిపాల్ ఆశాభావం వ్యక్తం చేసారు. బాలికల గేమ్స్ వాలీ బాల్, ఖో-ఖో, టేబుల్ టెన్నిస్ డబుల్స్ & సింగిల్స్, బాడ్మింటన్ డబుల్స్ & సింగిల్స్ విభాగాలలో విన్నర్స్ గాను నిలిచారు. అదేవిధంగా బాలికల స్పోర్ట్స్ 200 మీ, 100 ×4 రిలే, లాంగ్ జంప్, విభాగాలలో మొదటి స్థానం , 100 మీ, 400 మీ, ట్రిపుల్ జంప్ లో మొదటి & ద్వితీయ, 800 మీ లో మొదటి & తృతీయ స్థానాన్ని , హైజంప్ లో ద్వితీయ, డిస్కస్ త్రో విభాగంలో తృతీయ స్థానాన్ని సాధించారు. బాలురు గేమ్స్ కబడ్డీ, షటిల్ డబుల్స్ విభాగాలలో విన్నర్స్ గాను, వాలీబాల్, బాల్ బాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ సింగిల్స్ అండ్ డబుల్స్, చెస్ నందు రన్నర్స్ గా నిలిచారు. బాలుర స్పోర్ట్స్ 200 మీ, 800 మీ,



4 × 100 రిలే, 4×400 రిలే, జావలిన్ విభాగాలలో మొదటి స్థానాన్ని, 100 మీ లో మొదటి & ద్వితీయ స్థానాన్ని, 400 మీ, 1500 మీలో ద్వితీయ స్థానాన్ని, హై జంప్ లో ద్వితీయ & తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. విజేతలుగా నిలిచిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులను విజయవాడ కార్పొరేటర్ మరియు గవర్నమెంట్ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ చేతులు మీదుగా అందచేయడం జరిగింది. ప్రాంతీయ స్థాయి విభాగంలో విజేతలుగా నిలిచిన విద్యార్థులు ఫిబ్రవరి 28 నుండి 30 వరకు ఎస్.వి.గవర్నమెంట్ పాలిటెక్నిక్, తిరుపతి లో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారని ప్రిన్సిపాల్ తెలియజేసారు. బహుమతులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులుకు శిక్షణను అందించిన ఫిజికల్ డైరెక్టర్ వి.శ్రీనివాసరావు, ఫిజికల్ డైరెక్టర్ ఎమ్.శివశంకర్, సహాయ ఫిజికల్ డైరెక్టర్ ఎమ్.భవదీప్, మరియు మెకానికల్ బ్రాంచ్ జూనియర్ ఇన్స్ట్రక్టర్ కె.పిచ్చయ్య లను పాలిటెక్నిక్ యాజమాన్య సభ్యులు చైర్మన్ డా.వల్లూరుపల్లి నాగేశ్వర రావు, సెక్రటరీ & కరెస్పాండెంట్ వి.సత్యనారాయణ రావు, కో-సెక్రటరీ & కరెస్పాండెంట్ వి.రామకృష్ణ, ఎగ్జిక్యూటివ్ మెంటార్ ఎన్.ఎస్.ఎస్.వి. రామాంజనేయులు, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ ఎన్.రాజశేఖర్ మరియు వివిధ విభాగాల శాఖాధిపతులు అభినందించారు.

# పేదలకు సంజీవని లాంటిది సీఎంఆర్ఎఫ్: ఎమ్మెల్యే కుమార్ రాజా



పామర్రు మేజర్ న్యూస్ : అనా రోగ్యం తో బాధప డుతున్న పేద ప్రజలకు ముఖ్య మంత్రి సహాయనిధి పథకం సంజీవని లాంటిదని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పే ర్కొ న్నా రు . పామర్రులోని నియోజకవర్గ పి-4 కార్యాలయంలో బుధవారం లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదలకు ఆరోగ్యపరంగా అవసరమైన సహకారాన్ని అందిస్తూ వారి కళ్ళలో ఆనందాన్ని చూస్తోందన్నారు. అధికారంలోనికి వచ్చిన 18 నెలల కాలంలోనే పామర్రు నియోజకవర్గంలో 514 మంది లబ్ధిదారులకు 4,08,60,997 రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. ఈ సహాయనిధి చెక్కులను అందుకుంటున్న బాధితులలో చూస్తున్న ఆనందం తనకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు పేదల కోసం సంక్షేమ పథకాలతో పాటు అనారోగ్యంతో బాధపడుతూ వైద్య చికిత్సలు చేయించుకోలేని స్థితిలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ప్రతినెల ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని పామర్రు, పమిడిముక్కల, మొవ్వ మండలాలకు చెందిన వివిధ గ్రామాలలోని 22 మంది లబ్ధిదారులకు 9,40, 661 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధిని లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు ఆయన పంపిణీ చేశారు. పామర్రు మండలం పసుమర్రు గ్రామానికి చెందిన టిక్కిశెట్టి నిర్మలకు 79,454 రూపాయలు, యర్రంశెట్టి వెంకట తులసి కిషోర్ కు 25 వేల రూపాయలు, జమీగొల్వేపల్లి గ్రామానికి చెందిన తుమ్మల రాజ్యలక్ష్మికి 23,920 రూపాయలు, కుర్రా రాధ కు 41,841 రూపాయలు, పెదమద్దాలి గ్రామానికి చెందిన సూరపనేని వీర వెంకట నాగరాణి కి 99,158 రూపాయలు, వల్లభనేని విజయలక్ష్మికి 35,028 రూపాయలు, జుజ్జవరం గ్రామానికి చెందిన ఆకునూరి త్రివేంద్ర సాయికృష్ణకు 25,441 రూపాయలు, నెమ్మలూరు గ్రామానికి చెందిన దారం నాంచారయ్య కు 27,166 రూపాయలు, యలకుర్రు గ్రామానికి చెందిన బొల్లా జ్యోతి కి 17,600 రూపాయలు, కనుమూరు గ్రామానికి చెందిన గరుకుమిల్లి రమేష్ కి 45 వేల రూపాయలు, పామర్రు టౌన్ కి చెందిన గుంటు ఉదయకిరణ్ కు 40 వేల రూపాయలు, తోరాటి లక్ష్మీ కనకదుర్గ కు 47,800 రూపాయలు, బొమ్మారెడ్డి వెంకటరెడ్డి కి 18 వేల రూపాయలు, పమిడిముక్కల మండలం ఐనంపూడి గ్రామానికి చెందిన తిరుమలశెట్టి మహాలక్ష్మి కి 30,227 రూపాయలు, అమీనపురం గ్రామానికి చెందిన కరిమికొండ వెంకరమాదేవికి 25,920 రూపాయలు, ఫత్తేలంక గ్రామానికి చెందిన ముంతాజ్ బేగం కు 23,920 రూపాయలు, ఐనపూరు గ్రామానికి చెందిన వీర్ల రాజారావుకు 42,205 రూపాయలు, మొవ్వ మండలం చినముత్తేవి గ్రామానికి చెందిన గారపాటి శివ కు 40 వేల రూపాయలు, మంత్రిపాలెం గ్రామానికి చెందిన కొండపల్లి కుసుమప్రియ కు18,670 రూపాయలు, కలపాల జ్యోతి కి 20 వేల రూపాయలు, యద్దనపూడి గ్రామానికి చెందిన బుడమ తపశ్రీకి 1,59,061 రూపాయలు, పులవర్తి వెంకట లక్ష్మీ తిరుపతమ్మ కు 55,250 రూపాయలు వొద్దున ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పామర్రు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జన్ను శోభన్ బాబు, జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మండపాక శంకర్ బాబు, పార్టీ నాయకులు చాట్ల రమేష్, ఎంపీటీసీ సభ్యులు అరవిందబాబు, యద్దనపూడి రాఘశేఖర్, పరసా సుబ్రహ్మణ్యం లతోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే వర్ల, గురుమూర్తి ప్రత్యేక పూజలు



పామర్రు మేజర్ న్యూస్ : పామరు టౌన్ లోని బాపూజీపేటలో స్థానిక ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, రాష్ట్ర గౌడ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరంకి వెంకట గురుమూర్తి శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రజలు మరింత సంతోషం, ఆనందాలతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అలాగే ప్రతి ఒక్కరూ నూతన సంవత్సరంలో అన్ని విధాలుగా అభివృద్ధి చెంది కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ పేరేపి ఈశ్వర్, వడ్డెర సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్లె ఈశ్వర్, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ జె.మహాలక్ష్మి, పామర్రు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జన్ను శోభన్ బాబు, జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మండపాక శంకర్ బాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు పరసా సుబ్రహ్మణ్యం, మంతెన రామాంజనేయులు, కేదరాశిపల్లి శ్రీనివాసరావు, చాట్ల రమేష్, వీరంకి వెంకటేశ్వరరావులతో పాటు పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీ



వినన్నపేట మేజర్ న్యూస్: వినన్నపేట మండలంలో ఎరువుల దుకాణాల్లో మండల వ్యవసాయ అధికారి షేక్ టిప్పు సుల్తాన్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఫారం ా లు మరియు రికార్డు లు సరిగా లేని దుకాణాల్లో రూ.1,69,260/- విలువ చేసే ఎరువుల అమ్మకాలు నిలిపివేస్తూ ఆదేశాలు ఇచ్చారు.మండల పరిధిలో ప్రైవేటు డీలర్లు ఎవరైనా అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు.ప్రస్తుతం మండలంలో 250 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని అలాగే ప్రతి ప్రైవేటు డీలర్ల మరియు పీఏసీఎస్ ల నందు యూరియా నిలవలకు సంబంధించి ప్రతిరోజూ సమాచారాన్ని బోర్డుల నందు రాయాలని సూచించారు. అలాగే డీలర్లు అందరూ ఈ-పాస్ ద్వారా మాత్రమే ఎరువుల అమ్మకాలు జరపాలని తెలిపారు.రైతులు కూడా తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని కోరారు.

# ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పంపిణీ



విస్సన్నపేట మేజర్ న్యూస్: విస్సన్నపేట పట్టణం నాలుగో వార్డ్ లో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగు మహిళా మండలాధ్యక్షురాలు సంబారు నాగలక్ష్మి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ ప్రసాద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# సవాళ్లను అధిగమిస్తూ సరికొత్త పయనం..



**కొత్త ఆశలు, ఆశయాలతో నూతన సంవత్సరంలోకి అడుగులు**

**అందరి సహకారంతో 2026లోనూ జిల్లాను అగ్రగామిగా నిలుపుతాం**

**18.5 శాతం వార్షిక వృద్ధికి సమష్టిగా కృషిచేస్తున్నాం**

**అన్ని రంగాల్లోనూ సమగ్రాభివృద్ధికి దార్శనిక ప్రణాళికలు**

**జీడీడీపీ, తలసరి ఆదాయ లక్ష్యాలను చేరుకుంటున్నాం**

**వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర దిశగా కార్యాచరణ**

**గౌరవ ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో నియోజకవర్గాల అభివృద్ధి**

**నిర్మాణాత్మక సద్విమర్శలకు ఎప్పుడూ ఆహ్వానం**

**గౌరవ సీఎం దిశానిర్దేశంతో ఆధునిక సాంకేతిక, రియల్ టైమ్ గవర్నెన్స్‌తో అనుసంధానం**

**ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 31, మేజర్ న్యూస్ :** ఏడాది కాలంలో మీడియాతో సహా వివిధ భాగస్వామ్య పక్షాలు, అధికారులు, గౌరవ ప్రజాప్రతినిధుల సహకారంతో సమష్టి కృషితో ఎన్నో విజయాలు సాధించామని.. జిల్లా అభివృద్ధి దిశగా కొత్త ఆశలు, ఆశయాలతో నూతన సంవత్సరంలోకి అడుగులు వేస్తున్నామని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. గతంలో ఎదురైన సవాళ్లను అధిగమిస్తూ, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని సమగ్రాభివృద్ధికి దారి తీసే ప్రణాళికలను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అందరి సహకారంతో 2026లోనూ జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు కృషిచేస్తామన్నారు. బుధవారం విజయవాడ గురునానక్ కాలనీ రోడ్డు శుభలగ్న వేదిక ఫంక్షన్ హాల్‌లో మీడియా ప్రతినిధుల ఆత్మీయ సమావేశంలో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్ణాంధ్ర లక్ష్యాలకు అనుగుణంగా అన్ని రంగాల్లోనూ 18.5 శాతం వార్షిక వృద్ధి లక్ష్యంగా పటిష్ట ప్రణాళికలు అమలుచేస్తున్నామన్నారు. వివిధ శాఖలకు సంబంధించి 315 కీలక ప్రగతి సూచిక (కేపీఐ)ల్లో 83 స్కోరుతో రాష్ట్రంలోనే నెం.1గా జిల్లా నిలిచిందని.. ఇదే స్ఫూర్తితో ముందుకెళ్తూ ప్రతి సూచికలోనూ ముందంజలో నిలిచేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. 2023-24లో తలసరి ఆదాయం రూ. 3,21,651 కాగా ప్రస్తుత ఆర్థిక సంవత్సర లక్ష్యం రూ. 4,17,412 అని, లక్ష్యాలకు అనుగుణంగా ప్రగతి దిశగా పయనిస్తున్నామని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.



**ప్రతి నియోజకవర్గానికి దార్శనిక ప్రణాళికలు**

గౌరవ ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో ప్రతి నియోజకవర్గ అభివృద్ధిపై దార్శనిక ప్రణాళికలతో ప్రత్యేక దృష్టిసారిస్తున్నామని.. స్థానిక అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఎ.కొండూరుకు అదనపు డయాలసిస్ కేంద్రం రావడాన్ని ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చన్నారు. ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త నినాదాన్ని ముందుకు తీసుకెళ్లడంతో పాటు స్థానికంగా ఉపాధి కల్పనకు, ఆర్థిక వృద్ధికి ఊతమిచ్చే విధంగా ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటికే మూడు నియోజకవర్గాల్లో పనులు ప్రారంభమయ్యాయన్నారు. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించే యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేశామని.. రెండు ప్రపంచ రికార్డులు కూడా సొంతం చేసుకున్నామన్నారు. రికార్డు స్థాయిలో భక్తులతో పాటు కృష్ణమ్మకు భారీగా వరద ప్రవాహం వచ్చినా ఎక్కడా ఎవరికీ ఎలాంటి ఇబ్బంది ఎదురుకాకుండా దసరా ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించామని చెప్పారు.

**లోటుపాట్లను సరిదిద్దుకుంటూ..**

నిర్మాణాత్మక సద్విమర్శలను స్వీకరించి లోటుపాట్లను సరిదిద్దుకుంటూ ముందుకెళ్తున్నామని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఒక్క పారిశ్రామిక రంగంలోనే కాకుండా అన్నింటా ఈజ్ ఆఫ్ డూయింగ్‌తో పాటు స్పీడ్ ఆఫ్ డూయింగ్‌కు ప్రాధాన్యమిస్తూ సత్వర ప్రగతికి టీమ్ ఎన్‌టీఆర్ కృషిచేస్తున్నట్లు పేర్కొన్నారు. వ్యవసాయ, పారిశ్రామికరంగాలతో పోల్చితే జిల్లాలో సేవారంగం అధిక శాతం వాటా (దాదాపు 67 శాతం) కలిగి ఉందని.. ఈ రంగంలో మరింత అభివృద్ధికి ఆస్కారముందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాను టూరిజం హబ్‌గా తీర్చిదిద్దేందుకు వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆంధ్రా ట్యాక్సీ యాప్‌తో పాటు ప్రత్యేక టూరిజం ప్యాకేజీలను కూడా అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు.

గౌరవ ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా ఆధునిక సాంకేతికత, డేటా లేక్ సహాయంతో ముందుకెళ్తున్నామన్నారు. మొంథా తుపాను సమయంలో డేటా అనలిటిక్స్ సహాయంతో తీసుకున్న చర్యలు మంచి ఫలితాలిచ్చాయన్నారు. పరిపాలనలోనూ రియల్‌టైమ్ గవర్నెన్స్, డేటా బ్యాంకు సహకారంతో ఐవీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్ ఆధారంగా సంక్షేమ అభివృద్ధి పథకాలు, కార్యక్రమాలను అమలుచేస్తున్నట్లు తెలిపారు. విజయవాడ అంటే కేవలం ఎన్‌టీఆర్ జిల్లా ప్రధాన కేంద్రం మాత్రమే కాదని.. అమరావతి ప్రాంతానికి గేట్ వే అని, ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని, మీడియా సహకారంతో ముందుకెళ్తామని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఐపీఆర్‌వో కేవీ రమణరావు, డివిజనల్ పీఆర్‌వో కె.రవి, ఆడియో విజువల్ సూపర్‌వైజర్ వీవీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మునగచర్లలో రాష్ట్రస్థాయి పైలెట్ ప్రాజెక్టు యానిమల్ హాస్టల్ పనుల పరిశీలన..

**నందిగామ మేజర్ న్యూస్ :** మండలం మునగచర్ల గ్రామంలో రాష్ట్రంలోనే పైలెట్ ప్రాజెక్టుగా రూ.10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సామూహిక పశువుల షెడ్డు (అనిమల్ హాస్టల్) పాడి రైతులకు ఎంతో ఉపయోగకరంగా వుంటుందని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. నిర్మాణంలో వున్న సామూహిక పశువుల షెడ్డు నిర్మాణ పనులను ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గద్దె అనురాధ, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య), విజయ డైరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు, విజయ డైరీ డైరెక్టర్లు లతో కలిసి బుధవారం ఎంపీ కేశినేని శివనాథ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఏడాదిన్నర పాలన అభివృద్ధి సంక్షేమం దిశగా సాగిందన్నారు. సీఎం చంద్రబాబు ముందుచూపుతో, ప్రధానమంత్రి మోదీ సహకారంతొ రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తుందన్నారు. ప్రజలందరూ ఇది మంచి ప్రభుత్వం అంటూ కొనియాడుతున్నారని తెలిపారు. ప్రజలకు సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు జరిగే విధంగా కృషి చేస్తున్న సీఎం చంద్రబాబు కు జిల్లా ప్రజలందరి తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ హాస్టల్ ను విజయ మిల్క్ డైరీ యూనియన్, నరేగా నిధులతో సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారంతో యానిమల్ హాస్టల్ నిర్మాణం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోనే ప్రయోగాత్మకంగా చేపడుతున్న ఈ ప్రాజెక్టు విజయవంతమైతే, భవిష్యత్తులో మరిన్ని గ్రామాల్లో అమలు చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ అనిమల్ హాస్టల్ నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో వేగంగా పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. ఈ సామూహిక పశువుల షెడ్డు పూర్తయితే గ్రామంలోని పాడి రైతులకు పెద్ద ఎత్తున లాభం చేకూరుతుందని, పశువులకు సురక్షిత నివాసంతో పాటు మెరుగైన సంరక్షణ లభిస్తుందని తెలిపారు. పాడి పరిశ్రమను బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, రైతుల ఆదాయం పెంపుదలకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె అన్నారు. ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీయే కూటమి పనిచేస్తుందన్నారు. ఏడాదిన్నర పాలనలో సీఎం చంద్రబాబు నాయుడు చేపట్టిన సంక్షేమ పథకల పట్ల ప్రజలందరూ ఎంతో సంతోషంగా వున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మునగచెర్ల గ్రామ సర్పంచ్ పొంగులూరి నరసింహారావు, విజయ మిల్క్ డైరీ ఎమ్.డి కొల్లి ఈశ్వర్ బాబు, జనరల్ మేనేజర్ డాక్టర్ పారి, కంచికచర్ల మార్కెట్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి బాబు, నందిగామ మున్సిపాలిటీ చైర్మన్ మండవ కృష్ణ కుమారి, నందిగామ నియోజకవర్గ పరిశీలకుడు బచ్చుల సుబ్రహ్మణ్య బోసు, ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



Sabse Pehle Life Insurance

## బీమా రంగంలో గణనీయమైన మార్పులు

**2025 లో వృద్ధి సాధించిన జీవిత బీమా**

**బీమా అవగాహనా కమిటీ (ఐఏసి లైఫ్) ఛైర్ పర్సన్ కమలేష్ రావు**

**విజయవాడ మేజర్ న్యూస్ :** భీమా రంగంలో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయని, మరి ముఖ్యంగా జీవిత బీమా లో పెను మార్పులకు నాంది పలికిందని బీమా అవగాహనా కమిటీ (ఐఏసి లైఫ్) ఛైర్ పర్సన్ కమలేష్ రావు అన్నారు. 2025 సంవత్సరం ముగింపు సందర్భంగా జీవిత బీమా నివేదిక వివరాలపై ఆయన మీడియాతో మాట్లాడుతూ 2025 సంవత్సరం కొన్ని గీటురాయి కస్టమర్ కేంద్రిత చొరవ కార్యక్రమాలను చవి చూసిందన్నారు. జీవిత బీమా సార్వత్రిక సామాజిక సంక్షేమ మద్దతును అందించడంలో అవి కేంద్రీయ కార్యక్రమంగా చేయడంలో ఎంతో దూరం వెళతాయన్నారు. సరెండర్ విలువ నియమనిబంధనలలో మార్పుతో ఈ సంవత్సరం మొదలయింది మరియు జిఎస్‌టి మినహాయింపు మరియు బీమా సుగమ్ పోర్టల్ ఆవిష్కరణతో అది తన అభివృద్ధి మార్గాన్ని కొనసాగించిందన్నారు. ప్రస్తుతం, జీవిత బీమాకు డిమాండ్ అనేది ప్రధానంగా రక్షణ, ఆన్యుయిటీలు మరియు పొదుపు ఉత్పాదనల వ్యాప్తంగా విస్తరించి ఉందని, ఇంకా మరిన్ని ఎక్కువ కుటుంబాలు రక్షణ మరియు రిటైర్‌మెంట్ పరిష్కారాలకు ప్రాధాన్యత ఇస్తున్న కారణంగా, ఈ ఉత్పాదనలు ఆర్థిక భద్రతను అందిస్తూ ఉండటాన్ని మనం చూస్తూనే ఉంటామన్నారు. ఈ పర్యవసాన ఫలితంగా, బీమా సంస్థలు మెరుగైన ఇంకా మరింత ఘనమైన ఉత్పాదనలను అందించే ఆవిష్కరణలను 2026 సంవత్సరం చవి చూడవచ్చు అన్నారు. ఎఫ్‌డిఐ నియమ నిబంధనల సడలింపు అనంతరం రాబోయే ఏడాది మరిన్ని అంతర్జాతీయ అగ్రగామి సంస్థలు మార్కెట్లోకి ప్రవేశించడాన్ని చూడవచ్చు అని చెప్పారు. మార్కెట్లో మరిన్ని అగ్రగామి సంస్థలు ప్రవేశించడం వల్ల బీమా రంగం ఆ ఉత్తేజాన్ని సద్వినియోగం చేసుకొని జీవిత బీమా పరిష్కారాలను మరింత సమర్థవంతంగా అందించడానికి వీలు కలుగుతుందన్నారు. సానుకూలమైన నిబంధనాయుత వాతావరణం, డిజిటల్ టెక్నాలజీలో పురోగతి, ఇంకా పెరిగిన వినియోగదారుల అవగాహన 2026 సంవత్సరంలో జీవిత బీమాలో సుస్థిరమైన మరియు ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు వీలు కల్పిస్తాయని చెప్పారు.

# రాష్ట్ర అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయం



**గన్నవరం, డిసెంబర్ 31, మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ఆర్థికంగా భరోసా కల్పించేందుకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల ద్వారా ప్రతినెలా రూ. 2,700 కోట్లు చొప్పున ఏడాదికి రూ.33,000 కోట్లు అందచేస్తున్నట్లు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ తెలిపారు. గన్నవరం మండలం బూతుమిల్లిపాడు గ్రామంలో బుధవారం ఉదయం ఎన్టీఆర్ భరోసా సామాజిక పించన్లను ఎమ్మెల్యే యార్లగడ్డ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తూనే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పయనింపజేస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు దక్కుతుందన్నారు. ఆయన తన పరిపాలన దక్షతతో రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని కొనియాడారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు విశాఖపట్నంను ఐటీ హాబ్ గా తీర్చి దిద్దుతున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని విద్యా వ్యవస్థను గాడిలో పెడుతున్న మంత్రి లోకేష్ నిరుద్యోగులకు ఐటీ రంగంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పెద్ద ఎత్తున ఐటీ సంస్థలను తీసుకొస్తున్నారని గుర్తు చేశారు. రాష్ట్ర అభివృద్ధి చేయంగా పనిచేస్తున్న కూటమి ప్రభు త్వానికి ప్రజలందరూ మద్దతుగా నిలవాలని ఈ సందర్భంగా యార్లగడ్డ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గన్నవరం వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, చిరుమామిళ్ల సూర్యం, గన్నవరం మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, బూతిమిల్లిపాడు గ్రామ టిడిపి అధ్యక్షులు సవలం దినేష్, ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు, మూల్పూరి సాయి కళ్యాణి, బోడపాటి రవి, గుజ్జర్లపూడి బాబురావు, మేడేపల్లి రమ, బుస్సే నాగప్రసాద్ యనమదల సతీష్, పాలడుగు నాని, అన్నే హరికృష్ణ, పండేటి చిరంజీవి, గొంది నరేంద్ర, జనసేన పార్టీ నాయకులు చిమట రవివర్మ, పచ్చిపాల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా ద్వారా తెలుగు భాషాభివృద్ధికి పాటు పడాలి

▶▶ సీఆర్ ఆకాడమీ ఆధ్వర్యంలో రెండు వారాల్లో నూతన వెబ్సైట్

▶▶ సీఆర్ మీడియ ఆకాడమీ ఛైర్మన్ అలపాటి సతీష్ కుమార్








అవనిగడ్డ, మేజర్ న్యూస్ : సోషల్ మీడియా అనే ఆయుధాన్ని ఉపయోగించుకుని తెలుగు భాషాభివృద్ధికి ప్రతి ఒక్క పాత్రికేయుడు కృషి చేయాలని సీఆర్ మీడియో ఆకాడమీ ఛైర్మన్ ఆలపాటి సతీష్ కుమార్ పిలుపునిచ్చారు. స్థానిక గాంధీక్షేత్రంలో మాజీ మంత్రి మండలి వెంకట కృష్ణారావు శత జయంతిని పురస్కరించుకుని మండలి కృష్ణరాయ పాత్రికేయ మిత్ర పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమం మంగళవారం రాత్రి జరిగింది. ఈ సందర్భంగా ఆకాడమీ ఛైర్మన్ ఆలపాటి మాట్లాడుతూ ఆకాడమీ ఆధ్వర్యంలో రెండు వారాల్లో నూతన వెబ్సైట్ని ప్రారంభించనున్నట్టు చెప్పారు. ఈ వెబ్సైట్లో పాత్రికేయులకు భాషా పరిజ్ఞానంను పెంపొందించుకునేందుకు తెలుగు భాష కాలంను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఆంధ్రుల మూలాలున్న సంపాదకుల జీవిత విశేషాలు తెలియజేసేలా పుస్తక రూపంలో ఒక సిరీస్ ని తీసుకురానున్నట్టు చెప్పారు. ఎంతో విలువలతో పాత్రికేయరంగాన్ని నడిపించిన సంపాదకుల గొప్పతనాన్ని నేటి జర్నలిస్టులు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ పత్రికా రంగానికి మన సంపాదకులు ఎంతో వన్నె తెచ్చారని చెప్పారు. ఒకప్పుడు విలువలతో కూడిన జర్నలిజం ఉండేదని, వాళ్ళు రాసేవార్తకు కలెక్టర్ స్థాయి అధికారులు సైతం భయపడిపోయేవారని నేడు జర్నలిజాన్ని ప్రకటనలే నడిపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం మండలి వెంకట కృష్ణారావు హయాంలో పనిచేసిన సీనియర్ పాత్రికేయులు, వారి కుటుంబ సభ్యులు, అవనిగడ్డ నియోజకవర్గ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులను ఘనంగా సత్కరించారు. ఈ సంధర్భంగా దాసరి ఆశ్వార్ స్వామి రచించిన పాత్రికేయ రంగంలో నా అనుభవం పుస్తకాన్ని అకాడమీ ఛైర్మన్ సురేష్ కుమార్, బుద్ధప్రసాద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆకాశవాణి విశ్రాంత సంచాలకురాలు ముంజులూరి కృష్ణకుమారి. సీనియర్ పాత్రికేయులు మోదుమూడి రామారావు చలాది పూర్ణచంద్రరావు, టీడీ ప్రసాద్, నిమ్మరాజు చలపతిరావు. ముదికొండ శాస్త్రి, కొత్తపల్లి భుజంగరావు, దీవిసారంగపాణి అయ్యంగార్, సింహాద్రి కృష్ణప్రసాద్ పాటు దివిసీమకు చెందిన పాత్రికేయులు పాల్గొన్నారు..

# పిఏసిఎస్ ద్వారా ఎరువులు పంపిణీ



కొండూరు, మేజర్ న్యూస్ : ఏ కొండూరు మండలం చీమలపాడు పీఏసీఎస్ ద్వారా రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో అందజేస్తున్నట్లు పిఏసిఎస్ అధ్యక్షుడు బెజవాడ శంకర్ తెలిపారు.బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటివరకు యూరియా సుమారు 20వేల టన్నులు పంపిణీ చేసినట్లు తెలిపారు. అలానే 14 35, ,1026,2020,2828, డీఏపీ ఎరువులను కూడా సకాలంలో సరఫరా చేసి ప్రభుత్వం నిర్ణయించిన ధరకు అందజేసినట్లు ఆయన తెలిపారు, రైతులకు కావలసిన ఎరువులు తమ సొసైటీ ద్వారా కొరత లేకుండా అందిస్తున్నామని అలానే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి రైతులు ఇబ్బందులు ఎదుర్కోకుండా రైతులకు కావలసిన ఎరువులను సకాలంలో అందిస్తూ రైతు శ్రేయస్సు కొరకు కుటమి ప్రభుత్వం పనిచేస్తున్నట్లు శంకర్ తెలిపారు.

## సైన్స్ ప్రాజెక్ట్ ఎక్స్‌పోలో గన్నవరం శ్రీ మల్లికార్జున స్కూల్ విద్యార్థుల ప్రతిభ..



గన్నవరం, డిసెంబర్ 31,మేజర్ న్యూస్ : నున్న వికాస్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, టెక్నాలజీ ఆధ్వర్యంలో విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయాలనే ఉద్దేశంతో నిర్వహించిన జాతీయ స్థాయి సైన్స్ ప్రాజెక్ట్ ఎక్స్‌పోలో గన్నవరం శ్రీ మల్లికార్జున స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సైన్స్ ఎక్స్‌పోలో దేశవ్యాప్తంగా విద్యార్థులు తయారు చేసిన సుమారు 200 సైన్స్ ప్రాజెక్టులు ప్రదర్శనగా ఉంచారు. ఈ పోటీలలో పాల్గొన్న శ్రీ మల్లికార్జున స్కూల్ విద్యార్థులు దుర్గా, ఎమ్మి శాల్మన్, పార్థు, ఆకాష్ బాబు చందు తమ వినూత్న ప్రాజెక్టుతో రెండవ బహుమతి సాధించి, రూ. 12,000 నగదు, మెమెంటో, సర్టిఫికెట్ అందుకున్నారు. ఈ సందర్భంగా విజేత విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయిని మాధవీ లత, ప్రాజెక్ట్ ట్రైనర్స్ మాధురి, శ్రీలక్ష్మి , ఉపాధ్యాయ బృందం, విద్యార్థినివిద్యార్థులు హృదయపూర్వకంగా అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

# ప్రజాదర్బార్‌లో సమస్యల పరిష్కార దిశగా ఎమ్మెల్యే వసంత

**ప్రజాసేవల్లో నాణ్యత, పారదర్శకత, జవాబుదారీతనం తప్పనిసరి.**

మైలవరం మేజర్ న్యూస్ : ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా వారి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ యంత్రాంగం నిరంతరం కృషి చేయాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు ఆదేశించారు. ప్రజాసేవల్లో నాణ్యత, పారదర్శకత, జవాబుదారీతనం తప్పనిసరిగా ఉండాలన్నారు. మైలవరంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం ప్రజదర్బారు నిర్వహించారు.ప్రజాదర్బార్ కార్యక్రమంలో ప్రజల నుంచి వస్తున్న వినతులను ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గారు స్వయంగా స్వీకరిస్తూ, సమస్యల స్వభావాన్ని నేరుగా తెలుసుకుని తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు స్పష్టమైన సూచనలు జారీ చేశారు. అలాగే ఇచ్చిన ప్రతి వినతిపై ఏ శాఖకు సంబంధించిందో, ఆ శాఖ అధికారులు ఎంతవరకు స్పందించారో, సమస్య పరిష్కారంలో తీసుకున్న చర్యలు ఏమిటో, ఒకవేళ జాప్యం చోటు చేసుకుంటే దానికి గల కారణాలు వివరంగా సమీక్షించారు. వివిధ సమస్యలపై 65 మంది అర్జీలను సమర్పించారు. ఆలస్యం లేకుండా నిర్ణీత గడువులోగా సమస్యలు పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని, ప్రజలు ఆశతో ఇచ్చే ప్రతి వినతిని తీసుకుని వేగవంతంగా



పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పని చేయాలని, ప్రతి వినతికి పరిష్కారం దొరికే వరకు పర్యవేక్షణ కొనసాగిస్తామని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు స్పష్టం చేశారు. అధికారులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్లు పంపిణీ చేసిన తెలుగుదేశం, బిజెపి నాయకులు



పామర్రు మేజర్ న్యూస్ : పామర్రు మండలంలోని వివిధ గ్రామాలలో పార్టీ నాయకుల ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. జుజ్జవరం గ్రామంలో క్యాన్సర్ తో బాధపడుతున్న కొలుసు వెంకట్రామయ్య కు డయాలసిస్ కోసం నూతనంగా 10వేల రూపాయలు పింఛన్ మంజూరు కాగా పామర్రు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ జన్ను శోభన్ బాబు స్వయంగా పింఛను అందజేశారు. నూతనంగా పింఛను మంజూరు చేయడం పట్ల లబ్ధిదారుడు వెంకటరామయ్య తో పాటు శోభన్ బాబు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శోభన్ బాబుతో పాటు సచివాలయ సిబ్బంది, పలువురు స్థానిక నాయకులు, పాల్గొన్నారు. అలాగే మండల పరిధిలోని కొండిపర్రు గ్రామంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు నూకారపు వీరాంజనేయులు స్థానిక నాయకులతో కలిసి పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పసుపులేటి విజయకుమార్, ముదునూరి సువర్ణ రాజు, ఏకుల చిరంజీవి, ఆరేపల్లి రవి, మట్టా ఆంజనేయులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. మండల పరిధిలోని పెదమద్దాలి గ్రామంలో మండల బిజెపి పార్టీ అధ్యక్షులు ముదునూరు శివకృష్ణ, కార్యదర్శి ఎం.సుబ్బారావు తదితరులు పాల్గొని సచివాలయ సిబ్బందితో కలిసి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు.

# ముక్కోటి ఏకాదశి సందర్భంగా వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు తీసుకున్న గద్దె క్రాంతి కుమార్



విజయవాడ తూర్పు, మేజర్ న్యూస్: ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని అశోక్ నగర్ చౌదరిపేటలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ఉత్తర ద్వారం ద్వారా టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్ స్వామివారి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి గద్దె క్రాంతి కుమార్ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పండితులు గద్దె క్రాంతికి వేదాశీర్వాదం, స్వామివారి ప్రసాదాలు అందజేశారు. అనంతరం గద్దె క్రాంతి కుమార్ మాట్లాడుతూ కలియుగ దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రతి దేవాలయం వద్ద ప్రభుత్వం పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారనే విషయానికి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున జరుగుతున్న పండుగలే నిదర్శనమని గద్దె క్రాంతి కుమార్ తెలిపారు. ప్రజల సంప్రదాయాలు, విశ్వాసాలకు ప్రభుత్వాలు అండగా నిలవడం వల్లే రాష్ట్రంలో శాంతి, సామరస్య వాతావరణం నెలకొన్నదని ఆయన పేర్కొన్నారు. గద్దె క్రాంతి కుమార్ తో పాటు శాయన సత్యనారాయణ, మేదరమెట్ల నారాయణ తదితరులు ఉన్నారు.

# పింఛను.. సరికొత్తగా చేతికందెను..



- నూతన ఏడాది ప్రారంభం నాటికే పేదల చేతిలో పింఛను మొత్తం
- పేదల సేవలో మరో ముందడుగుతో ఎన్టీఆర్ భరోసా
- పటిష్ట పర్యవేక్షణ, సమన్వయంతో సజావుగా పెన్షన్ల పంపిణీ
- పింఛను పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ, మేజర్ న్యూస్ : పేదలకు ఎన్‌టీఆర్ భరోసా ద్వారా సామాజిక భద్రతతోపాటు గౌరవప్రద జీవితానికి భరోసా ఏర్పడుతోందని.. పేదల సేవలో మరో ముందడుగుతో ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ మొత్తం నూతన ఏడాది ప్రారంభం నాటికే లబ్ధిదారుల చేతికందిందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ఎన్‌టీఆర్ భరోసా ద్వారా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీలో భాగంగా బుధవారం కలెక్టర్ లక్ష్మీశ.. అధికారులతో కలిసి విజయవాడ అర్బన్ పరిధిలో లెనిన్ సెంటర్ ప్రాంతంలో లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. వార్డు సచివాలయ కార్యదర్శులు, ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా ఇంటింటికి వెళ్లి పెన్షన్లు అందిస్తున్న ప్రక్రియను పరిశీలించారు. కేటగిరీల వారీగా లబ్ధిదారులకు పెన్షన్ మొత్తం సరైనవిధంగా అందుతుందా.. లేదా? అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. సామాజిక భద్రత పెన్షన్ మొత్తం చేతికి అందుకున్న వేళ ఓ అమ్మ ముఖంలో ఆనందం వెల్లివిరిసింది. ప్రభుత్వ సహాయం తనకు కొండంత ధైర్యం ఇస్తోందనే భావన ఆమె చిరునవ్వులో కనిపించింది. ఆ పింఛను మొత్తమే తన గౌరవప్రద జీవనానికి పెద్ద అండనే భరోసా కనిపించింది. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ నూతన సంవత్సరం ప్రారంభం నాటికే లబ్ధిదారులకు పెన్షన్ మొత్తం అందించాలనే ఉద్దేశంతో డిసెంబర్ 31నే పంపిణీకి ప్రభుత్వం ఏర్పాట్లు చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ల కింద కొత్త వాటితో కలుపుకొని 2,28,592 పెన్షన్లకు దాదాపు రూ. 98.95 కోట్లు పంపిణీ చేయడం జరుగుతోందని.. క్షేత్రస్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేసి ఇళ్ల వద్ద పెన్షన్ల పంపిణీ సజావుగా సాగేలా కృషిచేశారన్నారు. ఎక్కడా ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పెన్షన్ల మొత్తాన్ని లబ్ధిదారుల ఇళ్ల వద్దే అందించినట్లు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో మార్పు తీసుకురావాలన్నదే ముఖ్య ఉద్దేశ్యమని, అందుకు అధికారులు బాధ్యతాయుతంగా పనిచేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, యూసీడీ పీవో పి.వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పింఛను లబ్దిదారులకు పింఛను అందించిన విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర





36

విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ : విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర బుధవారం ఉదయం మిథిలా నగర్, విద్యాధరపురం, పరిసర ప్రాంతాలని పర్యటించి ఎన్టీఆర్ భరోసా పింఛను లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఆ ప్రాంతాల్లో గల పింఛను లబ్దిదారుల ఆధార్ కార్డు పరిశీలించి, ఫేస్ రికగ్నిషన్ సిస్టం (ఎఫ్ ఆర్ ఎస్ ) ద్వారా చెక్ చేసి పింఛన్ డబ్బులు అందించారు. వారితో మాట్లాడి వాళ్లకు ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు, ప్రతినెల పింఛను వస్తుందా లేదా, ఇంటికి వచ్చి ఇస్తున్నారా లేదా, ఎంత డబ్బులు ఇస్తున్నారు లాంటి ప్రశ్నలు వాళ్ళని అడిగి, ప్రతినెలా ఇస్తున్న పింఛను తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నూతన సంవత్సరం పురస్కరించుకొని ఒకరోజు ముందుగానే పింఛను పంపిణీ చేస్తున్నారని అన్నారు. సిబ్బంది ఉదయం ఆరింటికల్లా పింఛను పంపిణీ మొదలుపెట్టరని, పింఛను పంపిణీలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా, పింఛను లబ్దిదారుల ఇంటి వద్దకు వెళ్లి పింఛను అందిస్తున్నారని అన్నారు. నగరపాలక సంస్థ పరిధిలోగల సర్కిల్ 1 పరిధిలో 18,476 పెన్షన్లు, సర్కిల్ 2 పరిధిలో 23,396, సర్కిల్ 3 పరిధిలో 18,268 పెన్షన్లు ఉన్నాయని, వారందరికీ సిబ్బంది సకాలంలో పెన్షన్ పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తదుపరి ఆర్టీసీ వర్క్‌షాప్ రోడ్డు వద్ద గల అన్న కాంటీన్ పరిశీలించారు. అక్కడ వచ్చిన ప్రజలతో మాట్లాడి స్వయంగా ఆహార నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. కిచెన్ పరిశుభ్రతను క్షేత్రస్థాయిలో పరిశీలించారు, త్రాగునీరు, వాడుక నీరు నిరంతరాయంగా రావాలన్నారు. నోడల్ ఆఫీసర్లు అందరూ తమ తమ అన్న క్యాంటీన్లోని ప్రతిరోజు వీక్షించి ఎటువంటి లోపాలు ఉన్న వెంటనే సరి చేయాలని, ఎటువంటి రిపేర్లు ఉన్న వెంటనే మరమ్మతులు చేయించేటట్టు చర్యలు తీసుకోవాలని అధికారాలను ఆదేశించారు. ఈ పర్యటనలో కమిషనర్ తో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూముల ఆక్రమణలు సహించేది లేదు.

### దావాజీగూడెం రోడ్డు ఆక్రమణలు తొలగించండి : ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు



గన్నవరం, డిసెంబర్ 31, మేజర్ న్యూస్ : గన్నవరం నియోజకవర్గంలో ప్రభుత్వ భూముల ఆక్రమణలు సహించేది లేదని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆక్రమణదారులను హెచ్చరించారు. బుధవారం ఉదయం బుద్దవరం, కేసరపల్లి గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన అర్జీలను వాటి పరిష్కారం వివరాలను ఆరా తీశారు. ప్రజల అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని ఆదేశించారు. దావాజీగూడెం గ్రామం నుండి గన్నవరం వరకు రహదారి ఆక్రమణల పాలైందని, ఆక్రమణలు తొలగించాలని స్థానికులు పెద్ద ఎత్తున ఫిర్యాదులు చేయగా వాటిపై స్పందించిన ఎమ్మెల్యే దావాజీగూడెం నుండి గన్నవరం వరకు కాలినడకన తిరిగి రహదారి ఆక్రమణలను పరిశీలించారు. ఆక్రమణలతో రహదారి కుచించుకుపోవడాన్ని పరిశీలించిన యార్లగడ్డ తక్షణమే ఆక్రమణలు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గాంధీ బొమ్మ కూడలి నుంచి పోలీస్ స్టేషన్ వరకు రహదారి విస్తరణ పనులను పరిశీలించి సత్వరమే పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ మీడియాతో మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలో అన్యాక్రాంతం అయిన ప్రభుత్వ భూములు గుర్తించి విడగొట్టాలని అధికారులు ఆదేశించారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలపై రెండు జిల్లాల కలెక్టర్లు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసినా ఈ కమిటీలు ఇంకా రంగంలోకి దిగకపోవడం పట్ల విస్మయం వ్యక్తం చేశారు. అన్యాక్రాంతం అయిన ప్రభుత్వ భూములను ఎట్టి పరిస్థితులను కాపాడుతామని స్పష్టం చేసారు. గన్నవరంలో 17 ఎకరాల ఆక్రమణలను తొలగించి భూమిని స్వాధీనం చేసుకున్న తహసిల్దార్ శివయ్యను యార్లగడ్డ అభినందించారు. రామవరపాడు నుండి బొమ్ములూరు వరకు గల జాతీయ రహదారిపై గత ఏడాది జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 84 మంది మృత్యువాత పడటంపై ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సుదూర ప్రాంతాలకు వెళ్లి సాఫ్ట్వేర్ శిక్షణ తీసుకుంటున్న నిరుద్యోగ యువతీ యువకులకు ప్రయోజనం కల్పించేందుకు హెచ్ సి ఎల్ ఫౌండేషన్ సహకారంతో కేసరపల్లి గ్రామ సచివాలయం భవనం పైన ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు యార్లగడ్డ చెప్పారు. ఇంజనీరింగ్ పాస్ అయిన విద్యార్థులతో పాటు బీఎస్సీ కంప్యూటర్స్ చదివిన విద్యార్థులకు ఇక్కడ సాఫ్ట్వేర్ లో అధునాతన కోర్సుల్లో నైపుణ్య శిక్షణ ఇస్తారని వివరించారు. నిరుద్యోగ యువతీ యువకులకు స్థానికంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఓ కొలిక్కి వస్తున్నాయన్నారు. ఇదిలా ఉండగా ఎమ్మెల్యే వెంకట్రావు చొరవతో మండల కేంద్రమైన బాపులపాడు ఏర్పాటు చేస్తున్న సెంట్రల్ లైటింగ్ను కొత్త సంవత్సరం మొదటి వారంలో ప్రారంభించనున్నట్లు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రావ్ తెలిపారు. ప్రజలు పలు సమస్యలను ఎమ్మెల్యే యార్లగడ్డ కు విన్నవించగా సత్వరమే వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, చిరుమామిళ్ల సూర్యం, గన్నవరం, విజయవాడ రూరల్ మండల టిడిపి అధ్యక్షులు వరుసగా గూడపాటి తులసి మోహన్, గొడ్డళ్ళ చిన్నరామారావు, టీడీపీ నాయకులు ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు, మూల్పూరి సాయి కళ్యాణి, బోడపాటి రవి, గుజ్జర్లపూడి బాబురావు, మేడేపల్లి రమ, బుస్సే నాగప్రసాద్ యనమదల సతీష్, పాలడుగు నాని, అన్నే హరికృష్ణ, పండేటి చిరంజీవి, గొంది నరేంద్ర, దేవినేని సులోచన, జనసేన పార్టీ నాయకులు చిమట రవివర్మ, పచ్చిపాల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కూటమి నాయకులు



తోట్లవల్లూరు మేజర్ న్యూస్: మండలంలోని పలు గ్రామాల్లో తెలుగుదేశం, జనసేన పార్టీలకు చెందిన నాయకులు సిబ్బందితో కలిసి బుధవారం ఇంటింటికి తిరిగి ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. గ్రామాల్లో కూటమి నాయకులు కూడా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడంతో ఆయా గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా సూచనల మేరకు పార్టీల నాయకులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. మండల పరిధిలోని పెనమకూరు గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరపనేని శివరామప్రసాద్ స్వయంగా పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పింఛనుదారులకు నూతన సంవత్సర సందర్భంగా మిఠాయిలు కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఆరేపల్లి సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి మరీదు మధుసూధనరావు, ఉపాధ్యక్షుడు శ్రీకాకుళపు నాగరాజు, వార్డు మెంబర్ కనుమూరి శ్రీనివాస రావు, ఐటీడీపీ అధ్యక్షుడు మరీదు రమేష్, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు తలశీల శ్రీనివాసప్రసాద్, మాజీ సర్పంచ్ పిట్టు వెంకటేశ్వరరావు, చాగంటిపాటి వెంకటప్పయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని వివిధ గ్రామాల్లో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వీరంకి పరశురాం, ఆయా గ్రామాల స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

19 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999